వంద శాతం ఓటింగ్ లక్ష్యం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు అవగాహన చైతన్య రథం ప్రారంభం

ఓటరు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): 100 శాతం ఓటింగ్ లక్ష్యంగా, రాష్ట్ర పోలింగ్‌లోనే మొదటి స్థానంలో జిల్లా ఉండేలా అధికారులు పనిచేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఓటరు చైతన్య రథాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. లోకసభ నియోజకవర్గంలో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందన్నారు. 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ప్రజలంతా ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య రథం జిల్లాలోని కూడళ్లు, మార్కెట్లు, బస్టాండ్లు, జాతరలు, షాపింగ్ మాల్స్, కాలనీల్లో, తండాల్లో ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు ఆటపాటలతో ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ హర్దీప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

13న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

వెంకటాయపల్లిలోని దేవత గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్ రెడ్డి

తూప్రాన్, ఏప్రిల్ 8: ఈనెల 13న తూప్రాన్ పట్టణ, మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్‌రామిరెడ్డి హాజరుకానున్నట్లు ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వెంకటాయపల్లిలోని దేవత గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈనెల 13న ఉదయం తూప్రాన్ రూరల్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. అదేరోజు మధ్యాహ్నం తూప్రాన్‌లోని దేవీ గార్డెన్స్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, సర్పంచులు నరసింహారెడ్డి, లంబ రమేశ్, ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ఆంజనేయులుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలు పవిత్రమైనవి

రంజాన్ ఉపవాస దీక్షలు పవిత్రమైనవని, ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం తూప్రాన్‌లోని గారీబౌలీ మసీదులో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బురాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ సత్తార్, సదర్ సయ్యద్ రబ్బాని, మన్సూర్ అలీ, మహ్మద్ జలీల్, అజం ఖాన్, ముజీబ్ ఖాన్, అహ్మద్, షబ్బీర్, షకీల్, మాచిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చక్రవర్తి, చంద్రారెడ్డి, అంజాగౌడ్, కుమ్మరి రమేశ్, గుమ్మడి శ్రీనివాస్, వెంకటేశ్, జంగం రాములు తదితరులు పాల్గొన్నారు.

15 లోపు ఫారం12 (డీ)ని అందజేయాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, ఏప్రిల్ 8(నమస్తే తెలంగాణ): అత్యవసర సేవలో పని చేస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 15వ తేదీ లోపు ఫాం12(డీ)ని అందజేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సర్వీసులకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫాం12 (డీ) అందజేయాలని తెలిపారు. ఫాం12 (డీ) దరఖాస్తులను నోడల్ అధికారి నుంచి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుంచి పొందవచ్చన్నారు. నోడల్ అధికారులు, ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి డీఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ రక్తదాతగా డాక్టర్ ఏలేటి

హైదరాబాద్‌లోని ఆడిటోరియంలో అవార్డు అందుకుంటున్న ఏలేటి

రామాయంపేట, ఏప్రిల్ 8: ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉత్తమ రక్తదాతగా మెదక్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డిని గుర్తించిందన్నారు. ఉగాది పురస్కార్‌కు ఎంపిక చేసి ఉత్తమ అవార్డును అందజేశారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్‌క్లబ్ హైదరాబాద్‌లో ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేసి రెడ్డి గర్జన ఎడిటర్ గుర్రం పాపిరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రాజశేఖర్‌రెడ్డికి అవార్డు అందజేశారు. రాజశేఖర్‌రెడ్డి ఇప్పటివరకు 52 సార్లు రక్తదానం చేశారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రజినిరెడ్డి హాజరైనట్లు తెలిపారు.

రామతీర్థంలో పోచమ్మకు బోనాలు

పాపన్నపేట మండలంలోని రామతీర్థం గ్రామంలో ఉగాదిని పురస్కరించుకుని సోమవారం బోనాలు తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామల నుంచి పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

-పాపన్నపేట, ఏప్రిల్ 8

సీతారాముల కల్యాణం గోడపత్రిక ఆవిష్కరణ

నర్సాపూర్, ఏప్రిల్ 8: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి సంబంధించిన గోడపత్రికను సోమవారం నర్సాపూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో వనముల కుటుంబ సభ్యుల సౌజన్యంతో విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి హరిప్రసాద్ శర్మ, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యుడు సంజీవ, కౌన్సిలర్ రాజేందర్, శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కుమ్మరి అశోక్, ప్రేమ్‌నాథ్, వేణుగౌడ్, అనిల్, శివకృష్ణ, ఈశ్వర్, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హోళికేరి

స్థానిక అధికారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి భారతిహోళికేరి

మెదక్, ఏప్రిల్ 8(నమస్తే తెలంగాణ): తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పనిచేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో టీంవర్క్‌గా పని చేసి జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆమె తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఇంట్రా, విద్యుత్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఎంపీవోలతో తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రమేశ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి పూర్తయ్యే వరకు పక్కా ప్రణాళికతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఎద్దడిని నివారించేందుకు రాష్ట్ర స్థాయి అధికారులను జిల్లాలకు నియమించిందన్నారు. దీన్ని బట్టి తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో గమనించాలన్నారు.

నీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు

తాగునీటి సరఫరా పర్యవేక్షణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నదన్నారు. ఈ రెండు నెలలు మంచినీటి సరఫరాకు అత్యంత కీలకమని, నిరంతర పర్యవేక్షణతో సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి అధికారి నుంచి గ్రామ స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకుని తాగునీటి సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ప్రత్యేక అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్య ఎక్కడున్నది, తీసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలపై ప్రజలకు వివరించాలన్నారు. తాగునీటిపై కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలన్నారు. ఎల్లంపల్లి వాటర్ సప్లయ్ అవుతున్న తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, నార్సింగ్ మెయిన్ సోర్సుల్లో తాగు నీటి ఇబ్బంది ఉందని, ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా లోకల్ బోర్వెల్స్ వ్యవసాయ ఆధారిత బోర్వెల్స్ వాటి ద్వారా సమస్యను నివృత్తి చేసు కోవాలన్నారు. జిల్లాలో మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు అందుతున్నదని, ఇబ్బందులున్న దగ్గర లోకల్ బోర్వెల్స్ ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు.

సమస్యలు తలెత్తకుండా చర్యలు :కలెక్టర్

కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోర్లు, చేతి పంపులు, అవసరమైన చోట వ్యవసాయ బావులతో తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించామన్నారు. భూగర్భ జలాల స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. రోజూ నీటి సరఫరాపై ప్రజల స్పందన తెలుసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా సమస్య వస్తే కంట్రోల్ రూముకు ఫోన్ చేస్తే తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎంపీవో, మిషన్ భగీరథ ఇంజినీర్లు, గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల నుంచి వస్తున్న స్పందన తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాలు, తాగునీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలపై ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీపీవో యాదయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ, మున్సిపల్ కార్పొరేషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కౌడిపల్లి మండలంలో..

కౌడిపల్లి, ఏప్రిల్ 8: కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్, కన్నారం గ్రామాల్లో మెదక్ జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోళికేరి, కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాలో సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో ప్రజలకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు. వారితో జిల్లా అధికార యంత్రాంగం, అధికారులు సిబ్బంది ఉన్నారు.

ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపునకు ఆఫర్

- 5 శాతం రాయితీ కల్పిస్తూ పురపాలక శాఖ ఆదేశాలు
- చెల్లించే వారికి 'ఎర్లీబర్డ్' పథకం

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 8: పన్నులు చెల్లించే వారిని ప్రోత్సహించడం, మున్సిపాలిటీలకు ఆదాయాన్ని సమకూర్చేందుకు పురపాలక శాఖ ఓ అవకాశం కల్పించింది. ఎర్లీబర్డ్ పథకంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలు లేకుండా చెల్లించిన వారికి 'ఎర్లిబర్డ్' పథకంలో భాగం గా 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆఫర్ ప్రకటించింది. ఈనెల 1న ఆదేశాలు జారీ చేసిం ది. నివాస గృహాలు, వాణిజ్య సముదాయ భవనాలకు ఆస్తిపన్ను ముం దస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ అందనుంది. ఈ మినహాయిం పు ఈనెల చివరి వరకు గడువుగా నిర్ణయించింది. జిల్లాలోని మెదక్‌తో పాటు రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలు ముందస్తు ఆస్తిపన్నులపై ప్రత్యేక దృష్టి సారించాయి

సద్వినియోగం చేసుకోవాలి

ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీని పొందేందుకు మున్సిపల్ శాఖ అవకాశం కల్పించింది. దీనిని పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలి.రాయితీ గురించి పట్టణంలో విస్తృతంగా ప్రచారం కల్పిస్తాం. బిల్ కలెక్టర్లు ఇంటింటికీ వెళ్లి ఆస్తిపన్నుపై అవగాహన కల్పించారు. సదావకాశాన్ని పట్టణ ప్రజ లు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

– జానకీరామ్ సాగర్, మున్సిపల్ కమిషనర్

రామాయంపేట పురపాలిక భవన కార్యాలయం

రాయితీతో ఆస్తి పన్ను చెల్లించండి

రామాయంపేట, ఏప్రిల్ 8 : ఇంటి పన్నును ఈనెల 30వ తేదీలోగా చెల్లించే వారికి ఆస్తి పన్నులో ఐదు శాతం రాయితీ ఇస్తామని రామాయంపేట పురపాలిక కమిషనర్ దేవేందర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్‌లోని కోమటిపల్లి, గొల్పర్తి, కోమటిపల్లి గిరిజన తండా, రామాయంపేట గిరిజన తండా, కేసీఆర్ కాలనీవాసులు 2024-25కు చెందిన ఇంటి, వ్యాపార వాణ్యి పన్నులు ముందస్తుగా చెల్లించి ఐదు శాతం రిబేట్ పొందాలన్నారు.

నర్సాపూర్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కొల్చారం మండలం నుంచి తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్ : సోమక్కపేట నుంచి తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్, ఏప్రిల్ 8: నర్సాపూర్ నియోజకర్గంలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి చిలిపిచెడ్ మండలం సోమక్కపేట గ్రామం నుంచి సోమవారం భారీగా తరలివెళ్లారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, ఎంపీ అభ్యర్థి,ఎమ్మెల్యే హాజరుకానునన్నారు. అనంతరం సోమక్కపేట మాజీ సర్పంచ్ బెస్త లక్ష్మణ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ఇప్పటికీ చాలా మంది లబ్ధి పొందుతున్నారన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సోమక్కపేట గ్రామస్తులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్చారంలో..

చిలిపిచెడ్ (కొల్చారం), ఏప్రిల్ 8: నర్సాపూర్ నియోజకవర్గ విస్తృతిస్థాయి కార్యకర్తల సమావేశానికి కొల్చారం మండలం నుంచి మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరెంట్ రాజా గౌడ్, మనోహర్, కృష్ణ, రాములు, శ్రీను, పాండరి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దేశ సంపద కట్టబెడుతున్న బీజేపీ

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం

నర్సాపూర్, ఏప్రిల్ 8: బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీపీఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్ అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని సీపీఐ కార్యాలయంలో వామపక్షాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ మూడోసారి అధికారంలోకి రావాలని అసత్య ప్రచారాలు చేసున్నదన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అకారణంగా ఈడీ పేరిట దాడులు చేయిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. లోకసభ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద శక్తులకు ఓట్లు వేయకుండా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజగౌడ్, మహేందర్‌రెడ్డి, కడారి నాగరాజు, మల్లేశం, నందం, స్వామి, నాగమణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం

రామాయంపేట, ఏప్రిల్ 8 : అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కేంద్రం భ్రష్టు పట్టిస్తున్నదని, అందులో మూల స్తంభాలుగా స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వాలు ఉన్నాయని, భారత రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని మౌలిక పునాదులను ధ్వంసం చేస్తుందని మాలమహానాడు నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సిద్ధరాములు, ఉపాధ్యక్షుడు కొక్కుబాబు, కార్యదర్శి ఎల్లం, ఉపకార్యదర్శి బాలయ్య, కన్వీనర్ సురేందర్, నేత బైరం కుమార్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ఎస్పీ బాలస్వామి

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ బాలస్వామి

మెదక్, ఏప్రిల్ 8(నమస్తే తెలంగాణ): సమస్యల పరిష్కారానికే ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ బాలస్వామి తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలు విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామానికి చెందిన బోరంచ మల్లయ్య తనకు గ్రామ శివారులో పట్టా భూమి సర్వే నంబర్ 43/లు రక్బ మూడెకరాలు, సర్వే నెంబర్ 68/అ2/.05 ఉన్న వాటిని బోరంచ గోపాల్ దౌర్జన్యంగా ట్రాక్టర్‌తో దున్నినట్లు ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. తన పొలం దున్నిన వారిపై చట్టరీత్య చర్య తీసుకుని న్యాయం చేయాలని కోరాడు. బాధితుడికి న్యాయం చేయాలని అల్లాదుర్గం సీఐకి ఆదేశాలు జారీ చేశారు. తన తల్లి మృతిచెందిన తర్వాత ఆమె ఉద్యోగం తనకు వచ్చిందని, తన ఆరోగ్యం బాగాలేక ఆ డ్యూటీని తన చెల్లెలికి ఇచ్చానని, అందుకు ఆమె తన బాగోగులు చూసుకుంటానని చెప్పి, మోసం చేసిందని మెదక్‌లోని కోలిగడ్డకు చెందిన అల్లిపురం నాగరాణి ఎస్పీకి ఫిర్యాదు చేసింది. తన తల్లి రాసిన ఇంటిని కూడా తీసుకున్నదని, తన ఆస్తులను చెల్లెలి నుంచి తనకు ఇప్పించి న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరింది. చట్టప్రకారం న్యాయం చేయాలని మెదక్ పట్టణ సీఐని ఎస్పీ ఆదేశించారు.

ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తాం

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. పండగల సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, పోలీస్ అధికారులకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 8: హిందూ, ముస్లింల ఐక్యతకు ఇఫ్తార్ విందు ప్రతీకగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు సురేందర్‌రెడ్డి, మధుసూదన్, నారాయణ గౌడ్, రాజేందర్‌గౌడ్, దేవేందర్, తదితరులున్నారు.

క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

మెదక్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ) : క్రోధి నామ సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలను ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలుగాలని, ఆశలు, ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాదిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వెల్దుర్తి, ఏప్రిల్ 8: ఎలాంటి అనుమతులు లేకుండా హల్దీవాగులో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవత తెలిపారు. మండలంలోని నెల్లూర్ గ్రామంలో రాత్రి వేళ హల్దీవాగులో నుంచి ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

వెల్దుర్తి మండల పరిధిలోని కుకునూర్‌లో అక్రమంగా నిల్వ చేసిన 2.76 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి మద్యాన్ని సీజ్ చేశారు. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు

వెల్దుర్తి, ఏప్రిల్ 8: రోడ్లపై ధాన్యం ఆరబోస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై నవత తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. పలు సందర్భాల్లో కొంతమంది మృతి చెందుతున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం కుకునూర్ వద్ద ధాన్యం కుప్పను ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడని, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. రైతులు సహకరించి, ధాన్యాన్ని రోడ్లపై కాకుండా ఖాళీ స్థలాల్లో ఆరబోసుకోవాలని సూచించారు.

చలివేంద్రం ఏర్పాటు

నిజాంపేట, ఏప్రిల్ 8: మండలంలోని నందిగామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకే పంచాయతీ నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

4 రోజులు ఉగాది సంబురాలు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 8: మండలంలోని గజగట్లపల్లిలో నాలుగు రోజుల పాటు ఉగాది ఉత్సవాలు జరుపుకోవడం ఇక్కడ ప్రత్యేకం. గ్రామస్తులంతా కలసి 15ఏండ్ల క్రితం వేంకటేశ్వరాలయాన్ని పునరుద్ధరించుకున్నారు. నాలుగు రోజులు ఎడ్లబండ్ల ఊరేగింపు, బోనాలు, హోమాలు, విశేష పూజలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది. మండలంలోని 29 గ్రామాల ప్రజలు వేంకటేశ్వరుడిని దర్శించుకుని మొక